
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం | 4 | మార్చి | 2026 | పేజీలు: 7



2

## అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులు



ప్రజల మన్ననలు పొందుతున్న

4

## మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్



6

## నిరుపయోగంగా మారిన సెగ్రిగేషన్ షెడ్లు

లక్షలు ఖర్చు... ఫలితం శూన్యం

తడి పొడి చెత్త వేరు చేయడంలో విఫలం

డంపింగ్ యార్డుల్లోనే చెత్త దహనం





6

# హోలి... రంగోలి



6

## పుష్కరాల దృష్ట్యా గోదావరి ఘాట్‌ల పరిశీలన

### సమగ్ర భద్రతా కార్యాచరణ సిద్ధం చేయాలి

### అధికారులకు డీసీపీ రామ్‌రెడ్డి ఆదేశాలు

రాబోయే పుష్కరాల నేపథ్యంలో గోదావరి నది తీర ప్రాంతాల్లో భక్తుల రాకపోకలు అధికంగా ఉండనున్నాయని భావిస్తూ పెద్దపల్లి ఉప పోలీసు కమిషనర్ (డీసీపీ) రామ్‌రెడ్డి ఘాట్‌లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

## అంబరాన్నంటిన హోలీ సంబరాలు,

### హోళి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి



**ఎండపల్లి, మార్చి 3 (ప్రజాజ్యోతి):**

మండల వ్యాప్తంగా రంగుల పండుగ హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. చిన్న, పెద్దా అంతా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ, కేరింతలు కొడుతూ, ఉల్లాసంగా గడిపారు. కుటుంబ సమేతంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు,హోళి పండుగ పురస్కరించుకొని గోడిసెల పేట గ్రామ సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్,అభిమానులు యువత ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డిని వారి నివాసంలో కలిసి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ హోలీ పండగ ప్రజల జీవితాల్లో కొత్తదనం తీసుకురావాలని ఆకాంక్షించారు ప్రజలందరూ. గోడిసెల పేట గ్రామ సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్,చెల్పూరి రాజేష్, మొగిలి శేఖర్,చిలివేరి వెంకటేష్, సంద సంతోష్ ,అంతార్పుల (పంజా) సాయి, గర్శకుర్తి దిలీప్ పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ కల్చర్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు



**మెట్ పల్లి, మార్చి 3 (ప్రజాజ్యోతి):**

ఫ్రెండ్స్ కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. హోలీ పర్వదినం సందర్భంగా పట్టణంలోని పలువురు ప్రముఖులను కలుస్తూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ హోలీ వేడుకల్లో హిందూ ముస్లింల మధ్య స్నేహభావాన్ని పెంచేందుకు. ముస్లిం సోదరులతో కలిసి హోలీ ఆడారు. ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఉపాధ్యక్షుడు జంగం విజయ్, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్, ఫ్రెండ్స్ కల్చర్ అసోసియేషన్ అధ్యక్షుడు బిట్లుగు కార్తిక్, సభ్యులు కమటం భరత్, అల్లకట్టు సత్యనారయణ,చిట్యాల అరుణ్, సోగాల అంజి, వాల్గోట్ నరేష్, కట్ట లక్ష్మణ్, బోలుమల్ల సుమన్, కోట రాజేందర్, సొగల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాల స్వామి జాతరకు ఏర్పాట్లు ముమ్మరం,

**ఎండపల్లి, మార్చి 3 (ప్రజాజ్యోతి):**

మండలంలోని గుల్లకోటలో శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం జరిగే రథోత్సవానికి, ఆలయ పరిసరాల్లో చుట్టూ మట్టిని పోయించి,మరమ్మత్తు పనులు చేపట్టి లెవెలింగ్ ట్రాక్టర్ తో సమానంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో పనులు చేయిస్తూ, అలాగే,ఎడ్లబండ్ల పోటీలకు వచ్చే, భక్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ముందస్తుగా గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ స్వయంగా దగ్గరుండి ఏర్పాట్లు చేయిస్తున్నారు ,ఆలయ కమిటీ చైర్మన్ బిసగోని సత్యం గౌడ్,ఆలయ కమిటీ సభ్యులు గ్రామపంచాయతీ పాలకవర్గం,సమన్వయంతో పని చేసి భక్తులు, ప్రజల సహకారంతో శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వారు తెలిపారు.



# అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులు

**రాయికల్, మార్చి 03 (ప్రజా జ్యోతి)**

ఇటీవల కురిసిన అకాల వర్షానికి రాయికల్ మండలంలో కొన్ని ప్రాంతాల్లో మొక్కజొన్న పంటలు నేలకొరిగాయి. ఇటీవల మండలంలోని పలు గ్రామాల్లో ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. మామిడి పూత పూర్తిగా రాలిపోవడంతో నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో రాళ్ల వర్షం కురవడంతో మొక్కజొన్న నేలకొరిగింది.



### తడిచిన పసుపు...

ఇటీవల చేతికి వచ్చిన పసుపు పంటను ఆరబెట్టడానికి కల్లానికి తీసుకొచ్చారు. అయితే భారీ వర్షం కురవడంతో పసుపు వంట పూర్తిగా తడిచిపోయింది. కొన్ని కొన్ని ప్రాంతాల్లో మొక్కజొన్న సైతం నేలకొరిగి తడిచిపోయి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నష్టపోయిన పంటలకు ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

### రెండు ఎకరాల్లో పంట నష్టం



కురిసిన భారీ వర్షాలకు రెండెకరాల్లో వేసిన పంట పూర్తిగా నష్టపోయారు. మొక్కజొన్న పూర్తిగా నేలకొరిగి నష్టపోవడం జరిగింది. చేతికొచ్చి దశలో ఉన్న మొక్కజొన్న పంట విరిగిపోవడంతో దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నాము. పంట నష్టంపై అంచన వేసి ప్రభుత్వ ఆదుకోవాలి.

– వెంకటేష్, కౌలు రైతు

### నష్టపరిహారం ఇవ్వాలి ...

ఈదురు గాలులకు నష్టపోయిన పంటలకు ప్రభుత్వం పరిహారం ఇవ్వాలి. గతంలో ఎన్నడు లేని విధంగా వర్షం కురవడంతో పంటలను నష్టపోయాము. పసుపు పంట తడిచిపోవడంతో తీవ్రంగా నష్టం ఎదుర్కొంటున్నాము. తడిసిన పసుపు పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.

నల్లాల మల్లారెడ్డి , రైతు



## వేములవాడ నూతన డిఎస్పీగా శ్రీనివాసులు బాధ్యతల స్వీకరణ

**వేములవాడ, మార్చి 3 (ప్రజాజ్యోతి):**




రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని వేములవాడ సబ్ డివిజన్ కార్యాలయంలో నూతన డిఎస్పీగా శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం ఉదయం కార్యాలయానికి చేరుకున్న ఆయనకు అధికారులు, సిబ్బంది ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీనివా సులు మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ధర్మారంలో హోలీ పండుగ వేడుకలు

**ధర్మారం, మార్చి 03 (ప్రజాజ్యోతి):**

ధర్మారం మండలంలో హోలీ పండుగను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.యువకులు, మహిళలు,చిన్నారులు కలిసి రంగులు చల్లుకుంటూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.గ్రామంలోని ఓ నివాస సముదాయం వద్ద అందరూ ఒకచోట చేరి సంతోషంగా హోలీ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లలు రంగుల పిచ్కారీలతో ఆడిపాడగా, మహిళలు,యువకులు ఒకరికి ఒకరు రంగులు రాసుకుంటూ హర్షం వ్యక్తం చేశారు."హోలీ హై" అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.గ్రామ ప్రజలు సామరస్యానికి, సోదరభావానికి చిహ్నమైన హోలీ పండుగను శాంతియుతంగా జరుపుకున్నారు.



# తాపీ మేస్త్రి కార్మిక సంఘం కార్యవర్గం ఎన్నిక

**బుగ్గారం, మార్చి 03 (ప్రజాజ్యోతి):**

బుగ్గారం మండల కేంద్రంలోని శ్రీ సాంబశివ నాగేశ్వర తాపీ మేస్త్రి నిర్మాణ కార్మిక సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా చుక్క సుధాకర్, ఉపాధ్యక్షులుగా ఎర్రం దుబ్బయ్య, పోగుల రమేష్, ప్రధాన కార్యదర్శిగా విలాసాగరం నందయ్య, కోశాధికారి గా ఎర్రం శ్రీనివాస్, సలహాదారులుగా భారతపు శంకరయ్య, బొడ్డు శ్రీనివాస్, నక్క గంగన్న, ఉపారపు రాజవ్వ, దూడ భాగ్యలను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సభ్యులు శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో పలువురు నిర్మాణ కార్మికులు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి, కార్మికుల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన అధ్యక్షుడు చుక్క సుధాకర్ మాట్లాడుతూ మండలంలోని తాపీ మేస్త్రి కార్మికుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు కట్టుబడి ఉంటామని తెలిపారు. కార్మికులకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన కార్మికులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# వేములవాడలో పిచ్చికుక్క బీభత్సం

## 25 మందికి పైగా గాయాలు

## పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు



**వేములవాడ, మార్చి 3 (ప్రజాజ్యోతి):**
వేములవాడ పట్టణంలో మంగళవారం ఉదయం పిచ్చి కుక్క స్వైర విహారం చేసి సుమారు 25 మందికి పైగా ప్రజలను కరిచి గాయపరిచిన ఘటన కలకలం రేపింది. పలు కాలనీలు, ప్రధాన వీధుల్లో సంచరించిన కుక్క దాడితో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గాయపడిన వారిలో రాజన్న భక్తులు కూడా ఉన్నారు. గాయపడిన వారిని వెంటనే ఏరియా ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం వారికి రేబీస్ నిరోధక టీకాలు మరియు అవసరమైన చికిత్స అందిస్తున్నారు. కొందరికి తీవ్ర గాయాలు కావడంతో ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచినట్లు వైద్యులు తెలిపారు.విషయం తెలుసుకున్న వెంటనే మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కౌన్సిలర్లు ఆసుపత్రికి చేరుకుని బాధితులను పరామర్శించి. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ బాధితులకు పూర్తి స్థాయిలో వైద్యం అందేలా చర్యలు తీసుకున్నాం అని అన్నారు.మున్సిపల్ పరిధిలో కుక్కల బెడదను తగ్గించేందుకు 15 రోజుల క్రితమే 40 కుక్కలను ఏ.బి.సి కేంద్రానికి తరలించామని తెలిపారు. మరిన్ని కుక్కలను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించాం. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో చైర్మన్ పుల్కం రాజు ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది పట్టణంలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి కుక్కల నియంత్రణ చర్యలను వేగవంతం చేశారు.

# వేములవాడలో శివకళ్యాణోత్సవాల ఏర్పాట్లపై ఈవో సమీక్ష సమావేశం



**వేములవాడ, మార్చి 3 (ప్రజాజ్యోతి):**
వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరగబోయే స్వామివారి శివకళ్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు సన్నాహాలు వేగవంతం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ఆలయ అర్చకులు, ఉద్యోగులు మరియు సంబంధిత విభాగాల సిబ్బందితో కలిసి ఈరోజు తన చాంబర్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉత్సవాల సమయంలో ఆలయానికి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఈవో ఆదేశించారు. శ్రీ భీమేశ్వరస్వామి ఆలయంలో దర్శన ఏర్పాట్లు, పార్కింగ్ సదుపాయం, తాగునీరు, పారిశుధ్య పనులు,విద్యుత్ సరఫరా, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శివకళ్యాణోత్సవాలు భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని మరింత పెంపొందించేలా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఈవో రమాదేవి స్పష్టం చేశారు.

# పేద కుటుంబ ఆడబిడ్డ వివాహానికి టేక్ మంచాలను అందజెసిన బెంద్రంతిరుపతిరెడ్డి

**ఇల్లంతకుంట, మార్చి 3 (ప్రజాజ్యోతి):**
ఇల్లంతకుంట మండల ముస్కానిపేట గ్రామంలో పేద కుటుంబ ఓరుగంటి.కనుకయ్య .– తారవ్వ గారి కూతురు అఖిల – రఘు వివాహానికి టేక్ మంచాలు 10000 రూపాయల వస్తువులను ఫౌండేషన్ వ్యవస్థాప కులు మాట్లాడు తూ ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుం బలా కుమార్తెల వివాహలకి ఎల్లపుడు కళ్యాణ కానుకలు సహాయాలు అందిస్తూనేవుంటామన్నారు, అన్ని గ్రామాలలోనీ యువకులు ,సేవా ప్రతినిధులు సమాచారమాందించలన్నారు. ఈ సహాయ పుణ్య సేవా శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌం డేషన్ సేవా ప్రతినిధులు బొల్లారం.ప్రసన్న కుమార్ ఇట్టిరెడ్డి. లక్ష్మారెడ్డి కట్నపెల్లి.మల్లారెడ్డి సింగిరెడ్డి.రాజిరెడ్డి పున్నం. నర్సయ్య ఎలుక.రజలింగం బొంగోని.ప్రశాంత్ ఓరుగంటి బాలయ్య సిరవేని అంజి గుడెల్లి.హరీష్ ఎలుక.హరీష్ .మల్లయ కొమురయ్య గార్లు నూతన వధువరులను ఆశీర్వదించినారు.



# కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి



**రాయికల్, మార్చి 3 (ప్రజాజ్యోతి):**
అల్లీపూర్ గ్రామంలో మంగళవారం మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి పర్యటించారు. గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ వినయ్ కుమార్ కుటుంబాన్ని, అలాగే దోసరపు జనార్ధన్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డ్ మెంబెర్ అనుమల్ల రాజ్ కుమార్, 13వ వార్డ్ మెంబెర్ వనిత, ఎంబారి రమేష్, అత్తినేని గంగారెడ్డి, మోర శివ, వినోద్, పోతు శ్రీను, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

# వేంకటేశ్వరస్వామి రథోత్సవం



**కథలాపూర్, మార్చి 3 (ప్రజాజ్యోతి):**
మండలంలోని తకళ్ళపెల్లి గ్రామంలోని శ్రీఆండాళ్ సమేత లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. రథోత్సవంలో భాగంగా ఉదయం స్వామివారి మేలుకొలుపు, నిత్యఆరాధన, వ్రతహోమం, వ్రత బలిహరణ కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం రథోత్సవ కార్యక్ర మాన్ని గ్రామంలోని పురవీధులలో నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి గోవిందా, గోవిందా నామస్మరణతో భక్తులు రథం వెంటనడిచారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వినూత్నంగా హోలీ సంబరాలు

**రాయికల్, మార్చి 3 (ప్రజాజ్యోతి)**



రాయికల్ మండలంలోని కొత్తపేట గ్రామంలో హోలీ పండుగను వినూత్నంగా సంబరాలు చేసుకున్న మందుల అంజి . ప్రతి సంవత్సరం రంగులు చల్లుకుంటూ ఆనందంగా జరుపుకునే హోలీ పండుగను ఈసారి యువత ప్రత్యేకంగా ప్లాన్ చేసి అంజి వాటర్ స్ప్రే విధానంలో నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా గ్రామంలో గ్రామ యువత సమన్వయంతో ఏర్పాటు చేసిన వాటర్ స్ప్రే యంత్రాల ద్వారా రంగురంగుల నీటిని పిచికారీ చేస్తూ హోలీ సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. చిన్నారులు, మహిళలు, యువకులు, పెద్దలు అందరూ ఒకేచోట చేరి పరస్పరం రంగులు చల్లుకుంటూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. పర్యావరణానికి హాని కలగకుండా సహజ రంగులు మాత్రమే ఉపయోగించడం విశేషం. అలాగే గ్రామ పెద్దల సూచనల మేరకు ఎలాంటి అనవసర ఘటనలు జరగకుండా క్రమశిక్షణతో సంబరాలు నిర్వహించారు. గ్రామంలో ఐక్యతకు, స్నేహభావానికి ప్రతీకగా నిలిచిన ఈ హోలీ సంబరాలు అందరి ప్రశంసలు అందుకున్నాయి.

# రాయికల్‌లో ఘనంగా హోలీ వేడుకలు

**రాయికల్, మార్చి 3 (ప్రజాజ్యోతి):**
రాయికల్ పట్టణంలో మంగళవారం హోలీ వేడుకలను రాయికల్ ప్రెస్ క్లబ్ జె ఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు, యు–వజన సంఘాల సభ్యులతో కలిసి రంగులు చల్లుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా రాయికల్ పురపాలక చైర్మన్ కట్కం రవీందర్ మాట్లాడుతూ హోలీ పండుగ సోదరభావం, ఐక్యతకు ప్రతీక అని అన్నారు. ప్రజలు సంతోషంగా, శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని సూచించారు. పట్టణంలోని యువత, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని హోలీ సంబరాలను ఉత్సాహంగా నిర్వహించారు. సంగీతం, నృత్యాలతో కార్యక్రమం





సందడిగా సాగింది. సందర్భంగా ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం కలివచ్చే పలువురు సహకారం అభినందనీయం అధ్యక్షులు చింతకుంట సాయికుమార్. అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య,కోశాధికారి కడ కుంట్ల జగదీశ్వర్, ఉపాధ్యక్షులు సింగని శ్యామ్ సుందర్,యచమనేని కిరణ్ రావు,,మాజీ అధ్యక్షులు వాసరి రవి మాజీ కోశాధికారి మచ్చ శేఖర్ సాంస్కృతిక కార్యదర్శి ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి,సభ్యులు గుర్రాల వేణు,బొంగిని శ్రీనివాస్, నాగమల్ల శ్రీకర్,వాసం లింబాద్రి,అను పురం లింబాద్రి ,కళ్లెం శ్రీనివాస్, గంగాధర సురేష్, తిగుళ్ళ గోపి,మాణిక్యం గంగాధర్,నరేష్,ఇమ్మడి విజమ్ గంట్యల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్‌లో పిల్లల హోలీ సంబరాలు ఘనంగా నిర్వహణ



ముస్తాబాద్, మార్చి 3 (ప్రజాజ్యోతి):

ముస్తాబాద్ మండల కేంద్రంలో హోలీ పండుగ సందర్భంగా చిన్నారులు రంగుల హర్షధ్వానాలతో సంబరాలు జరుపుకున్నారు. ఉదయం నుంచే కాలనీలు, పాఠశాల ప్రాంగణాలు, వీధులు రంగురంగుల దృశ్యాలతో కళకళలాడాయి. పిల్లలు పరస్పరం రంగులు చల్లుకుంటూ, పిచ్కారీలతో నీటిని చిమ్ముకుంటూ ఆనందోత్సాహాలతో మునిగిపోయారు. తల్లిదండ్రులు, స్థానిక పెద్దలు పిల్లలతో కలిసి పాల్గొని పండుగకు మరింత ఉత్సాహాన్ని తీసుకువచ్చారు. కొన్ని ప్రాంతాల్లో స్వీట్లు పంచిపెట్టి, చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్కడ చూసినా “హోలీ హై!” అంటూ కేరింతలు వినిపించాయి. పిల్లలు సహజ రంగులు ఉపయోగించాలని, నీటిని వృథా చేయకూడదని పెద్దలు సూచించారు. శాంతి, సౌహార్ద్ర భావాలతో హోలీ జరుపుకోవాలని నిర్వాహకులు కోరారు. మొత్తానికి ముస్తాబాద్‌లో పిల్లల హోలీ సంబరాలు ఆనందోత్సాహాలతో సాగి అందరినీ అలరించాయి.

## ముస్తాబాద్‌లో హోలీ సంబరాలు



ముస్తాబాద్, మార్చి 3 (ప్రజాజ్యోతి):

ముస్తాబాద్ పట్టణంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. రంగుల పండుగగా ప్రసిద్ధి చెందిన హోలీ సందర్భంగా యువత, పిల్లలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు. వీధులన్నీ రంగులతో కళకళలాడగా, పరస్పరం రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. డీజే సంగీతం, నృత్యాలు, ఆటపాటలతో వాతావరణం ఉత్సాహభరితంగా మారింది. పట్టణంలోని వివిధ కాలనీల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించగా, నిర్వాహకులు భద్రతా చర్యలు తీసుకుని సంబరాలను సజావుగా నిర్వహించారు. పెద్దలు, యువకులు కలిసి పాల్గొనడం ద్వారా ఐక్యతను చాటిచెప్పారు. మొత్తం మీద హోలీ సంబరాలు ఆనందం, స్నేహభావం, సామరస్యానికి ప్రతీకగా విజయవంతంగా ముగిశాయి.

## అత్యంత వైభవంగా హోలీ వేడుకలు



జగిత్యాల, మార్చి 03 (ప్రజాజ్యోతి):

జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మంగళవారం రంగుల పండుగను పురస్కరించుకుని గ్రామంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ బీజేపీ నాయకులు మాట్లాడుతూ, హోలీ పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నమని, ప్రజలందరూ కులమతాలకు అతీతంగా సోదరభావంతో ఈ పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, అదే స్ఫూర్తితో గ్రామంలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన బీజేపీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రజల మన్ననలు పొందుతున్న

# మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్



కోరుట్ల, మార్చి 3 ప్రజాజ్యోతి

జగిత్యాల జిల్లాలోని కోరుట్ల పట్టణంలో కొత్తగా మున్సిపల్ చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన తిరుమల వసంత గంగాధర్ ప్రజా సమస్యల పరిష్కారంలో చూపిస్తున్న చురుకుదనం ప్రశంసనీయం అవుతోంది. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే కార్యాలయానికి పరిమితమవకుండా, ద్విచక్ర వాహనంపై స్వయంగా ప్రతి వార్డును సందర్శిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం విశేషంగా నిలిచింది. కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ వసంత గంగాధర్ పట్టణంలోని అన్ని వార్డుల్లో పర్యటిస్తూ తాగునీటి కొరత, కాలువల మూసుకుపోవడం, చెత్త సేకరణలో లోపాలు, రోడ్ల దుస్థితి, వీధి దీపాల సమస్యలు వంటి అంశాలను పరిశీలిస్తున్నారు. స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి అభ్యర్థనలు వినిపించుకుంటున్నారు.



సమస్యల తీవ్రతను బట్టి వెంటనే సంబంధిత మున్సిపల్ అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేసి పరిష్కారానికి చర్యలు ప్రారంభిస్తున్నారు. సాధారణంగా ప్రజాప్రతినిధులు కాన్వాయ్‌లతో పర్యటిస్తుండగా, వసంత గంగాధర్ మాత్రం ఎలాంటి ఆడంబరాలు లేకుండా ద్విచక్ర వాహనంపై వార్డులలో తిరుగుతూ ప్రజలతో మమేకమవుతున్నారు. ఇది ప్రజల్లో విశేష స్పందనను కలిగిస్తోంది. “ప్రజల సమస్యలు తెలుసుకోవాలంటే వారి వద్దకే వెళ్లాలి అనే ధోరణితో ఆయన ముందుకు సాగుతున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రతి పర్యటన అనంతరం సమస్యల జాబితాను సిద్ధం చేసి, వాటిని ప్రాధాన్యత క్రమంలో విభజించి అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నారు. తక్షణ పరిష్కారం అవసరమైన అంశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్నారు. దీర్ఘకాలిక అభివృద్ధి పనులపై కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

### ప్రజల ప్రశంసలు

పట్టణ ప్రజలు చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ చర్యలను అభినందిస్తూ శభాష్ తిరుమల వసంత గంగాధర్ అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించినప్పటికీ, ఇంత వేగంగా ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయడం అభినందనీయమని చెబుతున్నారు.

### అభివృద్ధి దిశగా అడుగులు

పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, వీధి దీపాల మెరుగుదల వంటి అంశాల్లో పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కట్టుబడి ఉన్నామని చైర్ పర్సన్ వెల్లడించారు. ప్రజల సహకారంతో కోరుట్లను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తిరుమల వసంత గంగాధర్‌పై పట్టణ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.





## హోలీ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్



వేములవాడ, మార్చి 03 (ప్రజాజ్యోతి):

రంగుల పండుగగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే హోలీ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.. మంగళవారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ హోలీ పండుగ సాంప్రదాయాలు మన సంస్కృతిలో ఐక్యత, సౌభ్రాతృత్వం, ఆనందాన్ని ప్రతిబింబిస్తాయని ఆయన పేర్కొన్నారు. హోలీ అనేది చెడుపై మేలుకు గెలుపును సూచించే పర్వదినమని, ఈ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, సుఖశాంతులు నింపాలని విప్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో, మున్సిపల్ చైర్మన్, పుల్కమ్. రాజు, వైస్ చైర్మన్, నరాల. శేఖర్, మార్కెట్ వైస్ చైర్మన్, కనికరపు. రాకేష్, పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసే వేడుక హోలీ ఆకుల స్వామి వివేక్ పటేల్

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి 03:

రంగుల పండుగ హోలీ అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసే సాంస్కృతిక వేడుక అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో ‘కలసి ఉంటే కలదు సుఖం’ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హోలీ సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, హోలీ శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలో భేదాభిప్రాయాలను పక్కనబెట్టి పరస్పర ప్రేమాభిమానాలతో జీవించాలనే సందేశాన్ని ఈ పండుగ ఇస్తుందని పేర్కొన్నారు. రంగుల హోలీ ప్రజల జీవితాలను సప్తవర్ణ శోభితం చేయాలని ఆకాంక్షిస్తూ, పెద్దపల్లి జిల్లా మరియు నియోజకవర్గ ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొని హోలీ సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు.



# జమ్మికుంట లో సామూహిక హోలీ వేడుకలు

## బ్రదర్స్ టీమ్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

## ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్



**జమ్మికుంట, మార్చి 3 (ప్రజా జ్యోతి):**

జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో బ్రదర్ టీమ్ ఆధ్వర్యంలో సామూహిక హోలీ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. పట్టణ చరిత్రలో తొలిసారిగా ఇంత భారీ స్థాయిలో హోలీ వేడుకలు ఏర్పాటు కావడం విశేషం. ఉదయం నుంచే యువతీ యువకులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున మైదానానికి తరలివచ్చి రంగులతో ఒకరినొకరు అలరించుకున్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై వేడుకలను ప్రారంభించారు. వారు హోలీ పండుగ సోదరభావం, ఐక్యతకు ప్రతీక అని పేర్కొంటూ, యువత సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయమని తెలిపారు.

డీజే పాటల సందడిలో రెయిన్ డాన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రంగుల వర్షంలో యువత ఉత్సాహంగా నర్తిస్తూ సందడి చేశారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ వేడుకల్లో పాల్గొని పండుగను కుటుంబ సమేతంగా ఆస్వాదించారు. మైదానం మొత్తం రంగుల మయంగా మారి పండుగ వాతావరణాన్ని మరింత రసవత్తరంగా చేసింది.. భారీ జనసమ్మర్ధం ఉన్నప్పటికీ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ పకడ్బందీ బందోబస్తు నిర్వహించింది. సురక్షిత వాతావరణంలో పండుగ విజయవంతంగా ముగియడంతో నిర్వాహకులను పట్టణ ప్రజలు అభినందించారు. ఈ సామూహిక హోలీ వేడుకలు జమ్మికుంటలో కొత్త సంస్కృతికి నాంది పలికినట్లుగా నిలిచాయిప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగరాజు, వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ,నిర్వాహకులు పాతకాల ప్రవీణ్ ,సింగిరెడ్డి రంజిత్ రెడ్డి ,గట్టు సాయిరాం ,సాముల వెంకట్ రెడ్డి ,కొత్త గణపతి రెడ్డి ,దేవులపల్లి నవీన్, పోలీసు సిబ్బంది యువతి యువకులు పాల్గొన్నారు.





# ముత్తునూరి హరీష్ ను పరామర్శించిన మేయర్

**కరీంనగర్ టౌన్, మార్చి 3( ప్రజాజ్యోతి )**

కొత్తపల్లి జోన్ అధ్యక్షులు ముత్తునూరి హరీష్ ప్రమాదవశాత్తు కాలుకు గాయం కావడంతో కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ మంగళవారం రోజున హరీష్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా మేయర్ ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకొని ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్థానికనాయకులు, కార్యకర్తలకు మేయర్ కోలగని శ్రీనివాస్ ఈ సందర్భంగా హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు కేంచ శేఖర్, జిల్లా నాయకులు ఎర్రోళ్ల ప్రదీప్, ప్రధాన కార్యదర్శి కొప్పుల హరిప్రసాద్, గొపు మునీదర్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీజేపీ కౌన్సిలర్ లను సన్మానించిన పార్టీ శ్రేణులు

**జమ్మికుంట, మార్చి3( ప్రజాజ్యోతి):**



జమ్మికుంట మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన బిజెపి కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, తూర్పాటి చందన -శంకర్, గుర్రం కావ్య-పరశురామ్ లను బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ... ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అనేక రకాల ప్రలోభాలకు గురిచేసి ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నించారని ఆరోపించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ కుట్రలను చేదించి జమ్మికుంట మున్సిపాలిలో నలుగురు బీజేపీ కౌన్సిలర్ గెలుపొందారని, అనేకమంది కొద్ది ఓట్లతో ఓడిపోయారని సంపత్ రావు తెలిపారు. గెలిచిన బిజెపి కౌన్సిలర్లు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని అన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన నిధులు తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇచ్చిన పాపానా పోలేదని ఘాటుగా ఆరోపించారు. రాబోయే రోజుల్లో కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారం తో జమ్మికుంటను అన్ని రంగాల్లో ఆభివృద్ధి పరుస్తామని సంపత్ రావు పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, ఇల్లందకుంట మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి,పల్లపు రవి, మోతే స్వామి, ఇటికాల సరూప, కొమ్ము అశోక్, బచ్చు శివకుమార్, కొండ్లె నాగేష్, లోకిని రాజేష్, నీలం కుమార్, కొండపర్తి ప్రవీణ్, అప్పల రవీందర్, కన్నబోయిన బద్రి, దేవులపల్లి నవీన్, కుంభాల వెంకటరాజ్యం, ఇల్లందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద అంత్యక్రియలకు రామకృష్ణ సేవా సమితి ఆర్థిక సాయం



**చొప్పదండి, మార్చి 3 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి పట్టణానికి చెందినభూసారపు సత్తయ్య(56) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబం కావడంతో అంత్యక్రియలకు రామకృష్ణ సేవాసమితిని ఆర్థిక సహాయం కోరగా సమితి అధ్యక్షులు కొక్కుల కనకయ్య కూతురు మచ్చ సౌమ్య-వినయ్ ప్రసాద్ (హైదరాబాద్) రు.5000 వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో సేవాసమితి కార్యవర్గ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ మండల శాఖ అధ్యక్షుడు పడకంటి కృష్ణ , కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య, బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలోశివకళ్యాణం యాగశాల రథోత్సవం వేడుకలు



**వేములవాడ, మార్చి 3 (ప్రజాజ్యోతి):**

వేములవాడలోని శ్రీరాజారాజేశ్వరస్వామీ దేవస్థానంలో జరగబోయే శివకళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయఅధికారులువిస్తృతఏర్పాట్లుచేపట్టారు. ఆలయంఅభివృద్ధికార్యక్రమాలలో భాగంగా తూర్పురాజగోపురం ముందుప్రత్యేకంగాయాగశాలని ర్మాణం చేపట్టి, విద్యుత్దీపాలతో పాటుభక్తులకుఅవసరమైనఅన్ని సౌకర్యాలు కల్పించారు. శ్రీ స్వామివారికిఐదురోజులపాటు అర్చకులు ఏకాంతంగా ప్రత్యేకపూజలు నిర్వహించనున్నారు. కళ్యాణమహోత్సవం పార్కింగ్ప్రదేశంలోగలశివార్చనవేదికవద్దనిర్వహించబడుతుంది. ఈకార్యక్రమానికిభారీసంఖ్యలోభక్తులుహాజరవుతారనిఅధికారులుభావిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా రథోత్సవం కూడా నిర్వహించబడనుంది. శ్రీ స్వామివారి ఉత్సవాలు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలోశాస్త్రోక్తంగా జరుగుతాయి. భక్తులుపెద్దఎత్తునపాల్గొనిఉత్సవాలను విజయవంతంచేయాలని దేవస్థానం అధికారులు కోరారు.

# ఘనంగా హోలీ సంబరాలు



**గంభీరావుపేట, మార్చి 03 (ప్రజాజ్యోతి):**

గంభీరావుపేట మండలం లో మంగళవారం రోజున హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు చిన్నా పెద్ద తేడా లేకుండా మహిళలు కూడా పాల్గొని పలు కలర్లు చల్లుకుంటూ హోలీ వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. హోలీ వేడుకల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నిరుపయోగంగా మారిన సెగ్రిగేషన్ షెడ్లు

## లక్షలు ఖర్చు... ఫలితం శూన్యం
## తడి పొడి చెత్త వేరు చేయడంలో విఫలం
## డంపింగ్ యార్డుల్లోనే చెత్త దహనం
## పాలకవర్గాలు ఏర్పడి మూడు నెలలైనా కానరాని చర్యలు

రామగిరి, మార్చి 03 (ప్రజాజ్యోతి) :



మండలంలోని గ్రామపంచాయతీల్లో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్లు ప్రస్తుతం నిరుపయోగంగా మారిన పరిస్థితి నెలకొంది. తడి, పొడి చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువుల తయారీ చేయాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి ఈ షెడ్లను నిర్మించింది. మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలు ఇప్పుడు నిర్వహణ లోపంతో వాడుకలో లేకపోవడం అధికారుల అలసత్వానికి నిదర్శనంగా మారాయి.

**కాగితాలకే పరిమితమైన లక్ష్యాలు :**

ప్రభుత్వ ఆదేశాల మేరకు అప్పట్లో సెగ్రిగేషన్ షెడ్ల నిర్మాణ లక్ష్యాన్ని అధికారులు పూర్తిచేశారు. ఒక్కో కేంద్రానికి రూ.2 లక్షలకు పైగా ఖర్చుచేసి షెడ్లు నిర్మించడంతో పాటు తడి, పొడి చెత్త వేరు చేసే సామగ్రి కూడా కొనుగోలు చేశారు. పొడి చెత్తలో లభించే ప్లాస్టిక్, గాజు, ఇనుము వంటి పదార్థాలను రీసైక్లింగ్ చేసి విక్రయించి వచ్చిన ఆదాయాన్ని గ్రామపంచాయతీ ఖాతాలో జమ చేయాల్సి ఉంది. తడి చెత్తతో వర్మీ కంపోస్టు తయారు చేసి ఆదాయం పొందే అవకాశాలు కూడా ఉన్నాయి. అయితే ఈ లక్ష్యాలు కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**డంపింగ్ యార్డులకే చేరవేత :**

ఇంటింటా తడి, పొడి చెత్త సేకరణ సక్రమంగా జరగకపోవడంతో సెగ్రిగేషన్ షెడ్లకు చెత్త తరలింపు నిలిచిపోయింది. బదులుగా చెత్తను డంపింగ్ యార్డుల్లో, రోడ్డు పక్కన, ఖాళీ ప్రదేశాల్లో పడేస్తున్నారు. కొన్నిచోట్ల చెత్త కుప్పలకు నిప్పుపెట్టడం వల్ల కాలుష్యం పెరిగి ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోంది.

**పర్యవేక్షణ లోపంతో గాడి తప్పిన నిర్వహణ :**

పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీకి ఒకటేసి ట్రాక్టర్లు కొనుగోలు చేశారు. ప్రతిరోజూ చెత్త సేకరించి సెగ్రిగేషన్ షెడ్లకు తరలించాల్సి ఉన్నప్పటికీ, ఆ వ్యవస్థ అమలులో కనిపించడం లేదు. అధికారుల పర్యవేక్షణ లోపంతో నిర్వహణ పూర్తిగా గాడి తప్పినట్లు తెలుస్తోంది.

**నూతన పాలకవర్గాలతోనైనా మారేనా? :**

గత సర్పంచ్ల పదవీకాలం ముగిసిన తర్వాత ప్రత్యేకాధికారుల పాలన కొనసాగింది. ఇటీవల గ్రామ పంచాయతీ పాలకవర్గాలు ఏర్పడి మూడు నెలలు గడిచినా, ఈ అంశంపై సరైన దృష్టి సారించలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చాలా గ్రామాల్లో చెత్త సేకరణ నామమాత్రంగా ఉండగా, కొన్నిచోట్ల పూర్తిగా నిలిచిపోయింది. ప్రజలు తమ ఇళ్ల సమీపంలోని ఖాళీ ప్రదేశాల్లో చెత్త పారబోస్తుండటంతో దుర్వాసన వ్యాపిస్తోంది.

**చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ :**

లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్లు వాడుకలో లేకపోవడం ప్రభుత్వ నిధుల వృథాగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గాలు చొరవ తీసుకుని చెత్త సేకరణను క్రమబద్ధీకరించి, సెగ్రిగేషన్ షెడ్లను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి సేంద్రియ ఎరువుల తయారీ ప్రారంభించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# హోళి... రంగోలి

## ఉమ్మడి కరీంనగర్ లో జిల్లా లో హోళి సంబరాలు

కరీంనగర్ బ్యూరో,మార్చి 03 (ప్రజాజ్యోతి )



రంగుల పండుగ హోళి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోమంగళవారం ఘనంగా, ఉత్సాహభరితంగా జరిగింది. తెల్లవారుజామునే యువత రంగులు, పిచ్కారీలతో వీధుల్లోకి దిగి కేరింతలు కొట్టింది. చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రజలు ఒకరిపై ఒకరు రంగులు చల్లి ఆనందాన్ని పంచుకున్నారు. గ్రామాల నుంచి పట్టణాల వరకు ప్రతి వీధి రంగుల మయమైంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో హోళి వేడుకలు ప్రత్యేకంగా కనిపించాయి. వాడవాడలా యువకులు డీజే పాటలకు స్టెప్పులు వేస్తూ, రంగుల మధ్య నృత్యాలు చేశారు. కొన్ని ప్రాంతాల్లో సాంప్రదాయ వేషధారణలో యువతులు రంగోలీలు వేసి పండుగకు మరింత శోభ తీసుకొచ్చారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు హోళి హంగామా పొద్దున 7 గంటల నుంచే రంగుల ఆట మొదలైంది. స్నేహితులు, బంధువులు ఇళ్లకు వెళ్లి రంగులు చల్లి శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీలు, అపార్ట్‌మెంట్లు, గ్రామ చౌరస్తాలు అన్నీ రంగులతో నిండిపోయాయి. మధ్యాహ్నం వరకూ నీటి హోళి ఆడిన యువకులు, సాయంత్రం వరకు సంబరాలు కొనసాగించారు.

**భగత్‌నగర్‌లో అంబరాన్నంటిన హోలీ సంబరాలు**

కరీంనగర్ లోని భగత్‌నగర్‌లో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు కార్యాలయం ఆవరణలో జరిగిన ఈ వేడుకల్లో డివిజన్ ప్రజలు భారీగా పాల్గొని ఉత్సాహంగా రంగులు చల్లుకున్నారు.చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంగా గడిపారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా సునీల్ రావు కార్యాలయం ముందు హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. సంగీతం, నృత్యాలతో ప్రాంగణం కిక్కిరిసిపోయి పండుగ వాతావరణం నెలకొంది.ఈ హోలీ వేడుకల్లో చిన్నారులు సైతం పాల్గొని సందడి చేశారు.

**కరీంనగర్ లో పోలీసుల పర్యవేక్షణ**

హోళి సందర్భంగాకరీంనగర్ లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రధాన చౌరస్తాలు, సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి పండుగను ప్రశాంతంగా నిర్వహించారు.







# పుష్కరాల దృష్ట్యా గోదావరి ఘాట్‌ల పరిశీలన

## సమగ్ర భద్రతా కార్యాచరణ సిద్ధం చేయాలి
## అధికారులకు డీసీపీ రామ్‌రెడ్డి ఆదేశాలు



పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 3 (ప్రజాజ్యోతి):

రాబోయే పుష్కరాల నేపథ్యంలో గోదావరి నది తీర ప్రాంతాల్లో భక్తుల రాకపోకలు అధికంగా ఉండనున్నాయని భావిస్తూ పెద్దపల్లి ఉప పోలీసు కమిషనర్ (డీసీపీ) రామ్‌రెడ్డి ఘాట్‌లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రామగుండం సిపి అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధిలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు, గోలివాడ, గోదావరిఖని రెండో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో గోదావరి వంతెన సమీపంలోని పుష్కర ఘాట్‌లను డీసీపీ పరిశీలించారు. ఘాట్‌ల వద్ద భక్తుల రాకపోకల నిర్వహణ, నిరోధక కంచెల ఏర్పాటు, గమనికా చిత్రీకరణ పరికరాల పనితీరు, రాత్రి వేళల విద్యుత్ దీపాల సౌకర్యం, వాహన నిల్వ స్థలాల ఏర్పాట్లు, రవాణా మళ్లింపులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు సౌకర్యవంతంగా పుష్కర స్నానాలు ఆచరించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా నియంత్రణ కేంద్రం ఏర్పాటు, ఘాట్ పరిసరాల్లో శుభ్రత, పోలీసు బందోబస్తు బలోపేతం వంటి అంశాల్లో అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని డీసీపీ స్పష్టం చేశారు. భక్తుల భద్రతే ప్రథమ ప్రాధాన్యమని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో గోదావరిఖని సహాయ పోలీసు కమిషనర్ రమేష్, రామగుండం వృత్తాధికారి ప్రవీణ్‌కుమార్, గోదావరిఖని రెండో పట్టణ



# వైద్య సేవలలో దూసుకుపోతున్న పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి

**ఒకే నెలలో 22,447 ఔట్‌పేషెంట్లు...**

**1,872 ఇన్‌పేషెంట్లకు చికిత్స**

**ఆధునిక సదుపాయాలతో జిల్లా ప్రజలకు నమ్మకమైన వైద్య కేంద్రంగా అవతరణ**



పెద్దపల్లి ప్రతినిధి, మార్చ్ 3 (ప్రజాజ్యోతి):

“ఇంతకు ముందు నేను రాను బిడ్డో సర్కార్ దవాఖానకు...” అన్న మాటలు ఇప్పుడు గతం అయ్యాయి. “మేము వస్తాము సర్కార్ దవాఖానకు” అంటూ పెద్దపల్లి జిల్లా ప్రజలు విశ్వాసంతో ముందుకు వస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవల విస్తరణతో ప్రజల్లో నమ్మకం పెరిగింది. జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష, ఐఏఎస్, పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయ రమణా రావు సహకారంతో, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ పర్యవేక్షణలో వైద్య సేవలు విస్తృతంగా అందుతున్నాయి.

**విభాగాల వారీగా వైద్య సేవలు**

గత ఫిబ్రవరి నెలలో మొత్తం 22,447 మంది ఔట్‌పేషెంట్లు వైద్య సేవలు పొందారు.

- జనరల్ మెడిసిన్ -- 9,758
- జనరల్ సర్జరీ -- 660
- పిల్లల విభాగం -- 4,263
- గైనకాలజీ -- 3,364
- ఆర్థోపెడిక్స్ -- 410
- కంటి విభాగం -- 1,509
- ఈఎన్‌టి -- 675
- చర్మ వ్యాధులు -- 1,039
- దంత వైద్యం -- 574

అలాగే 1,872 మంది ఇన్‌పేషెంట్లుగా చేరి చికిత్స పొందారు.

- జనరల్ మెడిసిన్ -- 849
- జనరల్ సర్జరీ -- 50
- పిల్లల విభాగం -- 433
- గైనకాలజీ -- 273
- ఆర్థోపెడిక్స్ -- 90
- కంటి విభాగం -- 174

**శస్త్రచికిత్సల్లో గణనీయ వృద్ధి**

ఒకే నెలలో:

- 54 ఆర్థో శస్త్రచికిత్సలు
- 81 జనరల్ సర్జరీ శస్త్రచికిత్సలు
- 164 కంటి శస్త్రచికిత్సలు
- 25 ఈఎన్‌టి శస్త్రచికిత్సలు
- 409 డెంటల్ శస్త్రచికిత్సలు
- 8 లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు
- 1 యూరాలజీ శస్త్రచికిత్స
- 9 రూట్‌కెనాల్ చికిత్సలు నిర్వహించారు.

**ఆధునిక నిర్ధారణ సదుపాయాలు**

- 27,859 ల్యాబ్ పరీక్షలు
- 2,062 అల్ట్రాసౌండ్ స్కాన్లు
- 133 టిఫ్ఫా స్కాన్లు
- 722 ఈసీజీలు
- 255 2డీ ఎకోలు
- 1,880 ఎక్స్‌రేలు
- 724 ఫిజియోథెరపీ సేవలు

184 ప్రసవాలు విజయవంతంగా నిర్వహించగా, దాదాపు 700 మంది నవజాత శిశువులకు ప్రత్యేక చికిత్స అందించారు. 308 మందికి ఆరోగ్యశ్రీ సేవలు కల్పించారు. పెద్దపల్లి జిల్లా ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న అన్ని రకాల వైద్య సేవలను వినియోగించుకోవాలని సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ విజ్ఞప్తి చేశారు. సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే లేదా సూచనలు, సలహాలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలని తెలిపారు. సదుపాయాల విస్తరణ, నాణ్యమైన వైద్య సేవలతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి జిల్లా ప్రజలకు నమ్మకమైన ఆరోగ్య కేంద్రముగా రూపుదిద్దుకుంటోంది.

# కుమార్ (రైటర్ పీసీ), దేవేందర్ (కోర్టు పీసీ) బదిలీ అయ్యారు



ముస్తాబాద్, మార్చ్ 3 ( ప్రజా జ్యోతి ):

రైటర్ పీసీగా విధులు నిర్వహించిన కుమార్‌ను ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేయగా, కోర్టు పీసీగా పనిచేసిన దేవేందర్‌ను తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఐదేళ్ల పాటు క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా సేవలందించిన ఈ ఇద్దరు సిబ్బందికి సహచరులు మరియు స్థానికులు అభినందనలు తెలియజేస్తూ, వారి కొత్త విధుల్లో కూడా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# నాలుగవ రోజు బీజేపీ మరియు రైతుల నిరాహార దీక్ష

## కాలేశ్వరం కాలువ పనులు పూర్తి చేయాలని డిమాండ్



తంగళ్ళపల్లి మార్చ్ 3 (ప్రజా జ్యోతి)

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు 11వ ప్యాకేజీ ఆర్‌డీ3-ఎల్ఎం6,ఎల్ఎం4 కెనాల్ పనులను తక్షణమే పూర్తి చేయాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన 4వ రోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ దీక్షల్లో బీజేపీ నాయకులు,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వం కోట్ల రూపాయల వ్యయంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించినప్పటికీ,ఇంకా పలు గ్రామాల్లో కాలువ పనులు పూర్తి కాలేదని విమర్శించారు. కాలువలు పూర్తికాకపోవడంతో సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వేసవి కాలంలో నీటి ఎద్దడి కారణంగా బావులు,బోర్లు ఎండిపోవడంతో పంటలు ఎండిపోయి రైతులు భారీ నష్టాలను చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువ పనులు పూర్తి చేసి చెరువులను నింపితేనే సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని రైతులు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న కాలువ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని బీజేపీ నాయకులు, రైతులు డిమాండ్ చేశారు.

# 5న సాయిబాబా ఆలయ వార్షికోత్సవాలు



చొప్పదండి, మార్చి3 (ప్రజాజ్యోతి):

చొప్పదండి పట్టణంలోని సాయిబాబా ప్రధాన ఆలయ విగ్రహ ప్రతిష్టాపన తృతీయ వార్షికోత్సవం, గురుస్థాన్ ఆలయ 29వ వార్షికోత్సవం ఈనెల 5న వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ కమిటీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం 4:30 గంటలకు నగర సంకీర్తన, 6:30 గంటలకు ప్రధాన ఆలయ మూలవిరాట్ కు అభిషేకం, 9:35కు ఆలయ వార్షికోత్సవ పూజా కార్యక్రమం, మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి, మధ్యాహ్నం 1 గంటకు అన్న ప్రసాదం ఉంటుందని పేర్కొన్నారు. సాయంత్రం 7:15 నిమిషాల నుండి అభిషేకం, పల్లకి సేవ, రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు పట్టణంలోని హనుమాన్ సాయి, మార్కండేయ భజన మండలి, కరీంనగర్ షిరిడి సాయి భజన మండలి వారిచే భజన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. భజన అనంతరం శేజ హారతి, అల్పాహారం ఉంటుందన్నారు. భక్తులందరూ కార్యక్రమంలో పాల్గొని సాయి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి , మార్చి 03 (ప్రజాజ్యోతి):

జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో హోలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంతోషంగా వేడుకలను జరుపుకున్నారు. ఈసందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ,హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం,ఐక్యత,కొత్త ఉత్సాహం, వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.పోలీసు కుటుంబంలో స్నేహభావం, ఐక్యత మరింత బలపడేలా ఈ వేడుకలు నిర్వహించబడినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు,ఆర్.ఐ లు, ఎస్.ఐ లు,సిబ్బంది పాల్గొన్నారు.

# హైదారాబాద్ లో చొప్పదండి వాసి గుండేటి విజయ్ మృతి.



చొప్పదండి, మార్చి 3( ప్రజా జ్యోతి):

చొప్పదండి పట్టణం ఇందిరా నగర్ కు చెందిన గుండేటి విజయ్ ఉపాధి నిమిత్తం హైదరాబాద్ వెళ్లి కారు డ్రైవింగ్ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మంగళవారం ఉదయం వ్యక్తిగత పని మీద బైక్ పై బయటకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తూ ఆర్.టీ.సీ బస్సు ఢీకొని తీవ్రగాయాలు అయ్యి నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచాడు.మృతుడికి భార్య రజిత,ఇద్దరు పిల్లలు ఉన్నారు.విజయ్ మృతి తో చొప్పదండి ఇందిరా నగర్ కాలనీ లో విషాద ఛాయలు అలుముకున్నాయి.